

వివరాలు మెయిన్‌లో

**ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న కేంద్రం**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి



# ఢిల్లీ విద్యార్థులపై లాఠీఛార్జి ప్రజాస్వామ్యంపై దాడి

## కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

## నిరంకుశ వైఖరితో పాలన చేయలేరు

## సిపిఐ ఎమ్మెల్సీనెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/భువనగిరి :** ఢిల్లీ విద్యార్థులపై లాఠీ చార్జ్ ప్రజాస్వామ్యంపై దాడి అని, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని ఇలాంటి కక్ష సాధింపు చర్యలతో పరిపాలన చేయలేరని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం రాఘ వేంద్ర కన్వెన్షన్ హాల్లో సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థలో పారదర్శకతను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం అందులో విఫలమైందని ఆరోపించారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు కారణమయ్యాయని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఢిల్లీలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం సరైన పద్ధతి కాదని, విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల నిర్వహణలో చోటు చేసుకున్న చోరీ ఆరోపణలపై బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన ఈ అంశంపై పూర్తి పారదర్శకతతో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాలయాల పేరుతో రాజకీయాలు చేసే వారు ఇలాంటి ఘటనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మికులు, రైతులు, విద్యార్థుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది యువత ప్రతినిధులు హాజరుకానున్న ఈ మహాసభలను జిల్లా ప్రజలు, పార్టీ శ్రేణులు, యువత స్వాగతించి విజయవంతం చేయాలని కోరారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, కురిమిద్ద శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, బచ్చనగోని గాలయ్య, చెక్క వెంకటేష్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుళ్ల లింగం, కుసుమని హరిచంద్ర, యేశాల అశోక్, పెరబోయిన మహేందర్, జిల్లా సమితి సభ్యులు గాదెగాని మాణిక్యం, కళ్లేపల్లి మహేందర్, అన్నెపు వెంకట్, అన్నేమైన వెంకటేష్, దుబ్బాక భాస్కర్, మరుపాక వెంకటేష్, చౌడబోయిన కనకయ్య, దాసరి లక్ష్మయ్య, ఎల్లంకి మహేష్, బబ్బురి శ్రీధర్, అంజయ్య పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో భూ సర్వే



## ప్రతీ గ్రామ రికార్డులో అవకతవకలు గుర్తించాలి : కలెక్టర్ చంద్రశేఖర్

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల రెవెన్యూ రికార్డులను పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చందంపేట తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆర్డివో పద్మప్రియతో కలిసి సందర్శించి తహశీల్దార్ సత్యనారాయణ, సిబ్బందితో రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ఇటీవల చేపట్టిన భూముల రిసర్వే, అటవీ భూములు, రెవెన్యూ భూములు, సాధారణ సర్వేలో సమస్యలు తదితరు అంశాలపై గ్రామాల వారిగా ఆర్డివో, తహశీల్దార్‌తో సమీక్షించారు. ప్రభుత్వ భూముల సర్వే సమయంలో పరిశీలన పక్కగా జరగాలని, ముఖ్యంగా అటవీ భూములు, రెవెన్యూ భూములు, ప్రభుత్వ భూముల సర్వే సమయంలో క్షేత్రస్థాయికి వెళ్ళి రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలం లోని బొల్లారం పట్టి,అచ్చంపేట పట్టి లకు ప్రాధాన్యత ఇచ్చి ఆ రెండు గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను స్పష్టత వచ్చే విధంగా రూపొందించాలని తెలిపారు. వారం, పది రోజులలో మండలంలోని అన్ని గ్రామాలలో భూ రికార్డులలో స్పష్టత తీసుకురావాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతిరోజు కనీసం రెవెన్యూ అధికారులు నాలుగు గంటలు ఈ అంశంపై పనిచేయాలని ఆదేశించారు. భూముల రీ సర్వే సందర్భంగా తలెత్తుతున్న సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో భూములకు సంబంధించి రికార్డుల పరిశీలన, రీసర్వే అంశాలను ఆర్డివో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పొగిళ్లకు సంబందించి రికార్డులను ఇదివరకే పరిశీలించి నందున వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి పొగిళ్ల రికార్డులను కూడా సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. మండల కార్యాలయంలో చాలా గ్రామాల పహానీ, కాస్ర రికార్డులు అందుబాటులో లేకపోవడం చర్చనీయంశంగా మారింది. గతంలో ఉన్న అధికారులు 2018 సంవత్సరం ముందు రికార్డులు అప్పటి అధికారులు మండల కార్యాలయంలో ఇవ్వలేదని అన్ని రికార్డులపై వెంటనే అధికారులు స్పందించి రికార్డుల పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# యువత బలవుతున్నది భవిష్యత్తుకు భరోసా ఎవరు?



**ప్రజాపక్షం/మోతె :** దేశ భవిష్యత్తు అంతా యువతపై ఆధారపడి ఉంది కానీ ప్రస్తుతం యువతై బలైతున్నది వారి భవిష్యత్తుకు భరోసా ఎక్కడ అని అడ్రెస్ వెత్తుకోవాల్సిన ప్రశ్న మన ముందు ఉన్నది. దేశంలో సకల సౌకర్యాలకు ఎలాంటి కొదవ లేదు. అయినా నిరాశ, నిస్పృ హ, నిర్లక్ష్యం, నిరక్షరాస్యత అంతే నిండుగా ప్రవహిస్తున్నది. అందుకు కారణం చాలానే ఉండవచ్చు కాని అంతరిస్తున్నది యువతే. మనిషిలో పరివర్తన మచ్చుకు కూడా కానరావడంలేదు. ప్రతి ఇంటిలో నేటికి ఇంటి పెద్దలు చమటోడ్చితే గాని నాలుగు వేళ్లు నోటికి అందని పరిస్థితి. మరొక చిత్రమేమిటంటే వయస్సు భారంతో బతుకు కోసం వెతుకులాట కొనసాగిస్తున్న తరం కండ్ల ముందే కన్పిస్తుండగా, యువత పెడదారులు పట్టి మత్తులో చిందులు వేస్తున్న దుస్తితి. డ్రగ్స్, గంజాయి, కొకైన్, హెరాయిన్, దూమపానం లాంటి వికృత వ్యసనాలు వంటివి ఎల్లలు దాటి ప్రతి ఊరు పొలిమేరలకు రుచులు చూపించాయి. తాగిన ముత్తలో అతివేగం, అభద్రతతో రోడ్డు ప్రమాదంలో ప్రాణా లు కోల్పోయిన ఘటనలు కోకొల్లలు. ప్రతి ప్రమాదం వెనుక అనేక కుటుంబాల రోధనలు మిన్నంటుతున్నాయి. డిగ్రీలు, పిజిలు చదివిన ఎందరో యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానసిక పరివర్తన కల్పిస్తున్నా, జిల్లా స్థాయిలో కలెక్టర్ మొదలుకొని పోలీసు యంత్రాంగం, ప్రభుత్వ అధికారులు, మీడియా, కవులు, గాయకులు నిత్యం అవగాహన కల్పించినా చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లుగా నిర్లక్ష్యం ధోరణితో ప్రవర్తనలో మార్పుకు నోచని తీరుకు అద్ధం పడుతుంది. యువత ఎప్పుడు నిర్లక్ష్యాన్ని వదులుతుందో వేచి చూడాలి మరి.



## గడువులోగా 100 శాతం సర్ ప్రక్రియ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : ఎన్నికల సంఘం ఇచ్చిన గడువులోగా 100 శాతం సర్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మధు, వల్దాసు దేవేందర్, తండు శ్రీను, సర్పంచ్ రాజు, అరవింద్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మ పాల్గొన్నారు.

## బోరు మోటారు మరమ్మత్తు



**ప్రజాపక్షం/నడిగూడెం**: మండలంలోని రత్నవరం గ్రామంలో బూరుగడ్డ రాములమ్మ ఇంటి సమీపంలో ఉన్న గ్రామ పంచాయతీ బోరు మోటార్ చేడిపోవడంతో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు వెంటనే స్పందించి కొత్త మోటార్‌ను తెప్పించి గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా అమర్చడం జరిగింది. నీటి సమస్య ఉందని తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయంపై అవగాహన

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, హుజూర్‌నగర్ వ్యవసాయ పరిశోధన స్థానం కంపాసాగర్ శాస్త్రవేత్తలు సూర్యాపేట జిల్లాలోని మండలంలోని పలు గ్రామాలను సందర్శించి రైతులకు ప్రస్తుతం అనుసరించాల్సిన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. బుధవారం వరి నారుమడులను పరిశీలించి, పోషక లోపాలు ఉన్న ప్రాంతాల్లో తగిన ఎరువుల యాజమాన్యంపై సూచనలు అందించారు. అలాగే గడ్డి, తుంగ జాతి కలుపు ఆధికంగా పెరిగిన నారుమడుల్లో సరైన కలుపు మందుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, సంధ్యరాణి, ఎవో స్వర్ణ, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు




**ప్రజాపక్షం/సూర్యాపేట** : సూర్యాపేట పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది తెలిపారు. బుధవారం పట్టణానికి త్రాగు నీరు అందించే వాటర్ ట్యాంక్‌లను, ఫిల్టర్‌బెడ్‌లను వారు పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలి పరిధిలో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచి, ప్రజలకు నిరంతరాయంగా, సమృద్ధిగా తాగునీరు అందించడమే లక్ష్యంగా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, అవసరమైన చోట్ల పైప్‌లైన్ల విస్తరణ, మరమ్మత్తులు, నీటి సరఫరా వ్యవస్థ బలోపేతం వంటి పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కుటుంబానికి నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ధరావత్ వీరన్న నాయక్, కౌన్సిలర్లు సంద్రపాటి విజయ్ కుమార్, బండారు మంగమ్మ, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, షేక్ జహీర్, హేమ సతీష్, శ్రీ దండుమైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పాఠశాలలకు క్రీడాసామాగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/మునగాల:** విద్యార్థులు తల్లిదండ్రులపై, ఇంటి మీదకు ధ్యాస రాకుండా ఉండేందుకు క్రీడా సామాగ్రి ఉంటే ఆటల్లో మునిగిపోతారని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జెట్టి వీరారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌కు క్యారమ్, చెస్,క్రికెట్ వంటి ఆట సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలో చదువుతో పాటు క్రీడలు ఎంతో శారీరక దృఢత్వంతో పాటు ఉల్లాసాన్ని ఇస్తాయని, అందుకు విద్యార్థులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దాతల సహకారంతో అంగన్‌వాడీ భవనంలోని పలు వసతులు కల్పించాలని అంగన్‌వాడీ టీచర్ కాలె సునిత కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు బోళ్ల ప్రతాపరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.దీపాదేవి, ఉపాధ్యాయులు, ఆయా ఇందిరమ్మ పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/చింతపల్లి** : చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు నార్కోటిక్స్ డాగ్ బృందంతో బుధవారం మండల కేంద్రంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాన్‌షాపులు, కిరాణషాపులు, టీ స్టాల్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఎవరయిన మత్తు పదార్థాలు, గంజాయి, పాన్‌పరాగ్, గుట్కా విక్రయించినట్లయితే కఠిన చర్యలతో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. చెడు వ్యసనాలకు బానిసై యువత గంజాయి మత్తులో సమాజానికి చీడపురుగులా తయారవుతున్నారని, వాటిని అరికట్టేందుకే జిల్లా ఎస్‌పి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. మండల పరిధిలో యువతకు మత్తు పదార్థాలు విక్రయించినా, ప్రోత్సహించినా తమకు సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కొటిక్ బృందం, పోలీస్‌లు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో దేశీయ వ్యవసాయం దివాలా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కారణంగా దేశీయ వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిని రైతాంగం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఎంసీపీఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లపు ఉపేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదయ్య అధ్యక్షతన జరిగిన ఎంసీపీఐయు రెండు రోజుల రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రకృతి వైపరీత్యాలతో అల్లాడుతున్న రైతాంగానికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు మరింత ఊబిలోకి నెట్టివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రైతాంగం ప్రధానంగా పండించే పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ లాంటి ఉత్పత్తులకు తగిన మార్కెట్ సౌకర్యం కల్పించకుండా, అమెరికా లాంటి విదేశాల నుంచి ఎలాంటి పన్నులు లేకుండా స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడం సరికాదన్నారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ భరో ఆందోళన కార్యక్రమాలను జిల్లా, మండల కేంద్రాల్లో కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకులు మోర్తాల చందర్ రావు, నార్ల చంద్రశేఖర్, వస్కుల మట్టయ్య, వనం సుధాకర్, కుంభం సుకన్య, గొనే కుమారస్వామి, పెద్దారపు రమేష్, సింగతి సాంమయ్య, ఎన్. రెడ్డి, హంసారెడ్డి, బాసికర్ల బాబు, మాడిశెట్టి అరుణ్ కుమార్, మాదం తిరుపతి, కన్నం వెంకన్న, తాటికొంటి రవి, ఎస్సీ నజీర్, పంటి నరసయ్య పాల్గొన్నారు.



## సినారె కలానికి ప్రత్యేకత శబ్దశక్తి, అర్థయుక్తి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ కవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి 95వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సినారె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ, సినారె తన రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా అఖిల విద్యా గురుడిగా పేరుగాంచిన వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యడవల్లి దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఒట్టె మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జల్ రామ్, చంద్రకళ, రేణుక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు రద్దు చేయాలనే డిమాండ్ మూర్ఖపు ఆలోచన



**ప్రజాపక్షం/నేరేడుచర్ల**: రిజర్వేషన్ల రద్దు చేయాలనే ఇటీవల ఓ వర్గం వారు డిమాండ్ చేయడం మూర్ఖపు ఆలోచన అని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు వ్యాఖ్యనించారు. బుధవారం నేరేడుచర్లలో మాట్లాడుతూ రిజర్వేషన్ రద్దు చేసి ముందు ఈదేశంలో అసమానతలను రూపుమాపాలని రిజర్వేషన్లు అనేవి కేవలం బిసి, ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే కావని ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రవర్ణాలలోని నిరుపేదలకు కూడా మనదేశంలో రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని అన్నారు. రిజర్వేషన్ల రద్దు కోసం సోషల్ మీడియాలో పిలుపునిస్తే కేవలం 53 లక్షల మంది మాత్రమే స్పందించారన్నారు. 145 కోట్ల మంది భారతీయుల్లో కేవలం 5శాతం మాత్రమే స్పందించారని, మిగతా 99.5 శాతం మంది వ్యతిరేకించిన విషయాన్ని మేధావులు గుర్తుంచుకోవాలన్నారు. ఆయన వెంట చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, పరికె భరత్ పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో అకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల**: పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్ధి అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. పిహెచ్‌సిలో సాధారణ ప్రసవం ద్వారా ఆడబిడ్డకు జన్మనిచ్చిన దేవిని ప్రత్యేకంగా పలకరించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తల్లి, శిశువు ఇద్దరు ఆరోగ్యంగా ఉండటం వల్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత ప్రసవ సేవలు అందిస్తున్న వైద్యరాలు డాక్టర్ పున్న నాగిని, నర్సింగ్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సల్వాది శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఎఎన్‌ఎం సునిత, ఆశా యశోధ, జ్యోతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఐదు కుండీల గాయత్రి యజ్ఞం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** గురు పౌర్ణమి సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలోని వినాయక నగర్‌లో గణపతి దేవాలయం వద్ద అఖిల విశ్వ గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో ఐదు కుండీల యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో పురోహితులు పాల గణపతి శర్మ, దేరం జయప్రకాష్ శర్మ, తోటపల్లి కిరణ్, సుధాకర్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి, పరమేష్, గాయత్రి పరివార్ సభ్యులు చంద్రమౌళి, మారం వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** హైవేపై ఉన్న షాపుల్లో తప్పనిసరిగా దుకాణ యాజమానులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న షాపు యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార సంస్థల భద్రతతో పాటు ప్రజల రక్షణ దృష్ట్యా ప్రతి షాపులో తప్పని సరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సిసి కెమెరాలు నేరాల నివారణలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఈ సందర్భంగా దుకాణ యాజమానులు త్వరలోనే సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకుంటామని హామీ ఇచ్చారు.

## అన్నదానం

**ప్రజాపక్షం/అనంతగిరి:** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో 2026 సంక్రాంతి పండుగ నుండి ప్రారంభమైన ప్రతి బుధవారం అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమాన్ని దాత వాయిలసింగారం వ్యాస్తవ్యులు చుందూరు అనిల్‌కుమార్‌సిందు, వారి కుమారులు జీవన్, భార్గవితికలు ప్రారంభించారు. ఈసందర్భంగా దేవాలయ కమిటి చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, వడ్డేపూడి వీరబాబు, కక్కిరేణి ప్రభాకర్, కనకయ్య, నర్సింహారావు పాల్గొన్నారు.

## సారాయి కేంద్రాలపై దాడి



**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని గోపతండ, గోల్ తండ, రాంపురం తండ గ్రామాలలో సారాయి కేంద్రాలపై బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత ఆధ్వర్యంలో సూర్యాపేట ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ సూర్యాపేట బృందం నాటు సారాయి తయారు చేసేవారి ఇండ్లలో దాడులు నిర్వహించి, 16 లీటర్ల సారాయిని సీజ్ చేసి, 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతు, ఎస్‌ఐలు సురేందర్ జెనర్థీ, శోభారాణి, రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ రైతు వేదికలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని బి పూజ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగయ్యే కంది,పెసర, మినుము, జొన్న, సజ్జ, నువ్వుల వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. స్థానిక సర్పంచ్ ముత్యాల అంజయ్య, ఏఈఓ రాజేష్ పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డు పక్కన సర్వీస్ రోడ్డులో ఎస్ఎస్ వుడెన్ ఫర్నిచర్ షాపును వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణం వ్యాపార రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని, స్థానికంగా నాణ్యమైన ఉత్పత్తులు అందించే సంస్థలకు ప్రజలు మంచి ఆదరణ కల్పిస్తున్నారని తెలిపారు. ఎస్ఎస్ వుడెన్ ఫర్నీచర్‌లో సొంత తయారీతో ఇంటికి అవసరమైన అన్ని రకాల వుడెన్ ఫర్నీచర్ అందుబాటులో ఉండటం అభినందనీయమన్నారు. హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకు వెళ్లకుండానే ఆధునిక డిజైన్లలో నాణ్యమైన ఫర్నీచర్‌ను సూర్యాపేటలోనే పొందే అవకాశం కల్పించడం వినియోగదారులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చినుముల సునీల్ రెడ్డి, జహీర్, స్థానిక కౌన్సిలర్ తాహెర్, నాయకులు అబ్దుల్ రహీం, గునగంటి సతీష్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డిపాల్గొన్నారు.

# యువజన హక్కులకై పోరాటం...ఎఐవైఎఫ్



**ప్రజాపక్షం/డిండి;** యువజన హక్కులకై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ అన్నారు. బుధవారం డిండి మండలంలోని రహమంతాపూర్, చెరుకుపల్లి గ్రామాలలో అఖిల భారత యువజన సమాఖ్య నూతన కమిటిలను ఏర్పాటు చేశారు. నాటి నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు చేస్తూ యువతకు ఆదర్శ సంఘంగా నిలిచి క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ఏకైక సంఘం ఏఐవైఎఫ్ అని అన్నారు. డిండి మండల కేంద్రంలో కళాశాల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 31న, డిండి మండల కేంద్రంలోని సిపిఐ ప్రజా భవన్‌లో జరిగే మండల 15వ మహాసభను విజయవంతం చేయాలని యువతను కోరారు. అనంతరం నూతన గ్రామ కమిటిలను ఎన్నుకున్నారు. రహమంతాపూర్ అధ్యక్షులుగా నక్కవెంకటేశ్వర్లు, కార్యదర్శిగా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా అన్వేష్, కోశాధికారిగా రియాజ్‌లను ఎన్నుకున్నారు. చెరుకుపల్లి నూతన కమిటి అధ్యక్షులుగా నాగార్జున్, కార్యదర్శిగా అనిల్, కోశాధికారిగా ఆంజనేయులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు నరేష్, సిపిఐ రహమంతాపూర్ గ్రామశాఖ కార్యదర్శి శివ, ఉప సర్పంచ్ రమేష్, బాలు, శివ, కొండల్, శివ, సాయి, రమేష్, అజయ్, అనిల్, వంశీ పాల్గొన్నారు.

# ఆర్.కె క్రషర్‌ను శాశ్వతంగా రద్దు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** క్రషర్ నీ శాశ్వతంగా రద్దు చేయాలి అని బుధవారం తుక్కాపురం గౌస్ నగర్‌నమాత్ పల్లి మరియు ఎర్రంబెల్లి గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉపసర్పంచ్లు, వివిధ రకాల చైర్మెన్, డైరెక్టర్లు వివిధ పార్టీల నాయకులు, యువకులు, పెద్దలు అందరి సమక్షంలో క్రషర్ రద్దు చేయడం కోసం నాలుగు గ్రామాల ఆధ్వర్యంలో జెఏసి కమిటీ ఏర్పాటు చెశారు. దీనిలో బాగంగా కన్వీనర్‌గా పుట్ట వీరేష్ యాదవ్, కో కన్వీనర్ పాక వెంకటేష్ యాదవ్‌లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి నాలుగు గ్రామస్తులు పాల్గొని క్రషర్ రద్దు గురించి పోరాటం కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తుక్కాపురం గ్రామ సర్పంచ్లు జనగాం పాండు, నమాత్ పెల్లి అతికం అరుణ లక్ష్మీ నారాయణ గౌడ్, మాజీ సర్పంచులు నోముల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ సాయి రెడ్డి పోశిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రసాల శ్రీశైలం యాదవ్, నల్ల మాస కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## వర్షాధార పంటల సాగుకు ఎక్కువ ప్రాధాన్యం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా, ఈసారి వర్షాపాతం సాధారణం కంటే తక్కువ ఉండే అవకాశం ఉన్నందున, రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని,(మెట్ట) వర్షాధారపంటల సాగుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారిణి ఉమ తెలిపారు. బుధవారం నాడు తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి రైతు వేదికలో నిర్వహించిన ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన,విత్తన మేళా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేల్పపల్లి సర్పంచ్ గుండా సిద్ధులు, దత్తాయపల్లి ఉపసర్పంచ్ జిట్టా బాలకృష్ణ, వేల్పపల్లి ఉప సర్పంచ్ ఏనుగు సిద్ధులు,వ్యవసాయ విస్తరణ అధికారి ఉమారాణి పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావం సాధారణం కంటే తక్కువ ఉండే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అన్నారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మండలంలో వర్షాపాతం తక్కువ ఉన్నందున స్వల్పకాలిక పంటలైన కందులు, మినుములు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. రైతు కార్యక్రమంలో ఎంపీడీవో కె.శ్రీలత, సర్పంచ్‌లు కాకి శ్రీలత సుందర్, నందగిరి వెంకటేశం, సింగిల్ విండో మాజీ చైర్మన్ సంజీవరెడ్డి పాల్గొన్నారు.





## సాంకేతిక పద్ధతులను పాటించాలి

**ప్రజాపక్షం/చివ్వెంల :** రైతులు సాంకేతిక పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండల పరిధిలోని వల్లభాపురం, గుంజలూరు గ్రామాల్లో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద పంపిణీ చేసిన పెసర, కంది మినీ కిట్లతో సాగు చేసిన పంట క్షేత్రాలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. పచ్చపురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్‌జి 0.4 గ్రాములు/లీటరు నీటికి లేదా క్లోరాన్ట్రానిలిప్రోల్ 18.5 ఎస్‌సి 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి డి. మానస, రైతులు జీవరత్నం, నరసింహారావు, అచ్చయ్య, గోపి, హరీష్, చందన, రేణుక పాల్గొన్నారు.

## ఫామ్‌పాండ్ నిర్మాణ స్థలాల పరిశీలన



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని గాజులమల్కాపురం గ్రామ పంచాయితీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టనున్న ఫాంపాండ్ నిర్మాణ స్థలాలను బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి ఫాంపాండ్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఏ. జానయ్య మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో ఫాంపాండ్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని పంటలను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపిఓ రవి, గ్రామ పంచాయితీ కార్యదర్శి లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై ఎన్.పాండు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అత్యవసర పని ఉంటే తప్ప బయటకు రావద్దని, విద్యుత్ స్తంభాలు తెగిపోయిన బలహీనమైన చెట్లకు దూరంగా ఉండాలని కోరారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపవదని రైతుల వ్యవసాయ పనులకు వెళ్లే సమయం వాతావరణ పరిస్థితులను గమనించాలని తెలిపారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు నీటి నిల్వలు లేదా అత్యవసర సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## హృదయాలను హత్తుకున్న మానవత్వం



**ప్రజాపక్షం/భువనగిరి :** చదువే పేద పిల్లల భవిష్యత్తును మార్చగల శక్తి అనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివ రాజ్ గౌడ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. స్వర్గీయ గుర్రం బిక్షపతి (చందుపట్ల గ్రామం) కుమార్తెల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. స్వర్గీయ గుర్రం బిక్షపతి పెద్ద కుమార్తె కీర్తన ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా, చిన్న కుమార్తె లహరి ఎనిమిదో తరగతి చదువుతోంది. గత విద్యా సంవత్సరంలో కీర్తన పదో తరగతి ఫీజులతో పాటు లహరి ఏడో తరగతి ఫీజులు, పాఠ్యపుస్తకాల ఖర్చును కూడా శివరాజ్ గౌడ్ భరించారు. అదే సమయంలో లహరి పదో తరగతి వరకు విద్యాభ్యాసానికి అవసరమైన ఫీజులను తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలికల తల్లి గుర్రం విజయ, బాబాయ్ గుర్రం ఉపేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.



## గోడపత్రిక పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ స్థానిక మాజీ తాజా బీసీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆగస్టు 7, 2026న బెంగళూరులో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ వాల్ పోస్టర్ను బీసీ నాయకులు ఆవిష్కరించారు. స్థానిక సర్పంచ్ ఉప్పల లింగస్వామి విజయలక్ష్మి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస ,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్, గుజ్జఉపసర్పంచ్ ఎలిజాల శీను తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరుల యాదిలో బస్సు యాత్ర ఆగస్టు 9న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి వస్తున్నందున గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు పిలుపునిచ్చారు. ఆయన మోటకొండూరు మండల కేంద్రంలో బస్సు యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం గౌడ్,అధ్యక్షులు గాజుల బాలరాజు, ఉపాధ్యక్షులు లోడే ఉప్పలయ్య,కార్యదర్శి వంగాల స్వామి, గాజుల వెంకటేష్ పాల్గొన్నారు.

## జైల్ భరోను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/హాలియా:** వచ్చేనెల 10వ తేదీన రైతు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణలు పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలోని సుందరయ్య భవన్లో నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి రైతు, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల డివిజన్ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, దుబ్బా రామచంద్రయ్య, జటావత్ రవి నాయక్, కోమండ్ల గురువయ్య, ఎస్.కె బషీర్, కందుకూరి కోటేష్, బుర్రి సైదయ్య, రేవల్లి వెంకటేశ్వర్లు, నర్సారెడ్డి, కోరే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై క్షేత్రస్థాయి అధ్యయనం



**ప్రజాపక్షం/హాలియా:** క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి సలహాలు సూచనలు అందించడమే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం పాలెం వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు మండలంలోని పాలెం గ్రామాన్ని సందర్శించారు. బుధవారం అనుముల మండలంలోని పాలెం గ్రామాన్ని సందర్శించిన ఆర్ ఏ డబ్ల్యూ ఈ పి విద్యార్థినిలు క్షేత్రస్థాయిలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారికి తగిన సలహాలు సూచనలు అందించారు. సహజ వనరులు, పంటల సాగు విధానాలు, నీటి వనరులు తదితరాంశాలను పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పనలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వడంలో టిఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థులు వివరించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు సూచనలు, నమోదు చేసుకున్నారు. ఏవోవెంకన్న, సర్పంచ్ హరిబాబు పాల్గొన్నారు.

# దాతల సహాయం అభినందనీయం



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మండలంలోని శ్రీరాంపురం ప్రాథమిక పాఠశాలలో దాత గౌరు శ్రీనాథ్ అందించిన ఆర్వో వాటర్ ఫిల్టర్ ను బుధవారం ఎంఈఓ మండల విద్యాధికారి కే.శ్రీనివాస్ ప్రారంభించారు.ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాంపురం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వేసవి కాలంలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ఫిల్టర్ ఎంతో ఉపయోగపడుతుందని, దీనివల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఫరీద్,సర్పంచ్ విజయ బాలు,ఉప సర్పంచ్ శివారెడ్డి,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నాగమణి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు మల్లీశ్వరి,అంగన్వాడి కార్యకర్తలు సంతోష,శైలజ,సత్యం,కాశమ్మ ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నా భర్త కుమారుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తంగేళ్ల రజిత అధికారులను కోరారు. బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నార్కట్పల్లి మండలం షాపల్లి గ్రామానికి చెందిన జాల నరసింహ,జాల కేతమ్మ, మాధవి, నరేష్, లింగస్వామి,బుర్ర లింగయ్య, బుర్ర మల్లేష్,అనే వ్యక్తులు నా భర్త సైదిరెడ్డి తోపాటు నా కుమారుడిని,నా మీద దాడి చేసి నా భర్తను తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. ఈ విషయంపై నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని మేము ఇచ్చిన ఫిర్యాదును ఎస్ఐ పక్కనపెట్టి దాడి చేసిన వారి దరఖాస్తులు స్వీకరించి నా భర్తను రెండు రోజులపాటు పోలీస్ స్టేషన్లో ఉంచారని దాడి చేసిన వ్యక్తులు ఎమ్మెల్యేకు చెందిన వారిని వారిపై చర్యలు తీసుకోకుండా ఎస్ఐ మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. దాడిలో గాయపడిన నా భర్తను చికిత్స కోసం హాస్పిటల్ లోకి తీసుకపోతమన్న పంపలేదు అన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉండడంతో హాస్పిటల్ లోకి తీసుకురావడం జరిగిందని .ఛాతి ఎముకలు విరగి రెండు రోజులు కావడంతో బాడీ ఇన్ఫెక్షన్ తో ఇప్పుడు నా భర్త ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని నా భర్తకు ఏమి జరిగినా స్థానిక ఎస్ఐ బాధ్యత వహించాలన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** విద్యార్థులకు రావాల్సిన 8 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండలోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఫీజు రిబర్స్మెంట్ ను పాత పద్ధతిలో విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తారని హెచ్చరించారు. రెఈ సమావేశంలో సంఘం కార్యవర్గ సభ్యులు సిద్దు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి అంజి గౌడ్,జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ నాంపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవ ఎన్నిక





**ప్రజాపక్షం/నాంపల్లి:** ఏఐవైఎఫ్ 16వ నాంపల్లి మండల మహాసభలు మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.ఈ మహాసభల్లో మండల అధ్యక్షులుగా రేవెల్లి గ్రామానికి చెందిన వంగూరి సాయి,కార్యదర్శిగా పల్లపు రాజు గ్రామానికి చెందిన చెన్నోజు వెంకటాచారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ యువజన సంఘాల సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఉపాధి అవకాశాలు,విద్య,నిరుద్యోగ సమస్యలు, క్రీడా సౌకర్యాల కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.యువతను సంఘటితపరిచి ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.



## వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం బోగారం గ్రామంలో రైతుల శ్రేయస్సు, సమృద్ధిగా వర్షాలు కురవాలని మరియు గ్రామ ప్రజల సుఖశాంతి కోసం బుధవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని శ్రీ నాభిశిల బొడ్రాయి వద్ద గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ , గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షంగౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని దాదాపు అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమము విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గతంలో పిఆర్టియును వీడిన సభ్యులు సుంకరి భిక్షం ఆధ్వర్యంలో మాతృ సంస్థ అయిన పిఆర్టీయూలో తిరిగి చేరడం జరిగింది. వీరిలో బొడ్డుపల్లి రాములు, శ్రీనివాసరావు, నిర్మల మేరీ ఉన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజన్ బాబు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగాచారి, అబ్దుల్ రహీంతో పాటుగా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు కోల్పోవద్దు



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** సమగ్ర ఓటరు జాబితా సవరణలో అర్హులైన ఏ ఒక్కరు ఓటు హక్కు కోల్పోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాల్సిన అవసరం ఉందని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్ కో ఆర్డినేటర్ రుద్ర సంతోష్ అన్నారు.చౌటుప్పల్లోని ఎమ్మెల్యే కాంప్ కార్యాలయంలో మునిసిపాలిటీ,మండలంలోని ఆయా గ్రామాల బిఎల్ఎ,కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇప్పటివరకు నియోజకవర్గంలోని ఆయా పోలింగ్ బూత్లలో జరిగిన సర్ ప్రక్రియ రాష్ట్రంలో ముందంజలో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మునిసిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూధన్,పాక చిరంజీవి,నాయకులు కొయ్యడ సైదులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంత తప్పనిసరి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** గ్రామాల్లోని ప్రజలు ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించుకోవాలని చౌటుప్పల్ ఎంపిడిఓ కె.శ్రీలత కోరారు.మండలంలోని పంతంగి గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూగర్భంలోకి పంపడంతో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం రూ.6వేలు ఇస్తుందని పేర్కోన్నారు. గ్రామ సర్పంచ్ కాకి శ్రీలతసుందరయ్య,ఎపిఎం ఈశ్వరయ్య,ఉపసర్పంచ్ బోయ సదానందం,పంచాయతీ కార్యదర్శి పద్మజ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ సహకరించాలి

ప్రజాపక్షం/తిప్పర్తి: భూగర్భ జలాలు పెరిగితే భవిష్యత్తు తరాలకు నీటి లభ్యత మెరుగుపడేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపు నీటిని ఒడిసిపట్టాలని,వ్యవసాయ బోర్లకు రీఛార్జ్ పిట్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్ బద్దం రజిత సుధీర్ సూచించారు. తిప్పర్తి గ్రామపంచాయతీలో బుధవారం జలసిరి పథకం పై గ్రామసభ నిర్వహించారు.సభలో నీటి సంరక్షణ,ఇంకుడు గుంతల నిర్మాణం, కాంపౌండ్ బోర్ రీఛార్జ్ తదితర అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో ఏపిఎం హరికుమార్,ఉప సర్పంచ్ నూకల దేవకమ్మ,పంచాయతీ కార్యదర్శి షఫీ, తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్,ఆదిమూలం ప్రశాంత్ పాల్గొన్నారు.

## పులుల సంరక్షణ.. పచ్చదన పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం

ప్రజాపక్షం/నందికొండ: అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా స్థానిక మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల, జూనియర్ కళాశాలలో అటవీ శాఖ సహకారంతో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పులుల సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఏక్ పేడ్ మాం కే నామ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ట్రూప్1,ట్రూప్2 ఎన్‌సీసీ క్యాడెట్లు 72 మొక్కలను నాటారు.

## ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,ఎల్ నినో ప్రభావం మరియు భూగర్భ జలమట్టం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ సూచించారు.అమ్మనబోల్ రైతు వేది కలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి లభ్యత తక్కువగా ఉన్నందున కంది, నువ్వులు, ఆముదం వంటి పంటలను సాగు చేయడం లాభదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల వ్యవసాయ అధికారి కె. గౌతమ్,గ్రామ సర్పంచ్ కొంపల్లి సైదులు,వ్యవసాయ విస్తరణ అధికారి వేణుగోపాల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగస్వామి తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేత

ప్రజాపక్షం/చండూరు: చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన పందుల యాదయ్య భార్య పందుల పద్మకు గత వారం రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆస్పిటల్‌లో చికిత్స తీసుకుంటుంది. ఆర్థిక భారాం కావడంతో ఇట్టి విషయాన్ని గ్రామ మాజీ ఉప సర్పంచ్ ,కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వెంటనే 2లక్షల 50వేల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. బుధవారం ఆస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పద్మను పరామర్శించి మంజూరైన ఎల్‌ఓసిని అందజేశారు. ఈ కాసాల నాగిరెడ్డి, ఉయ్యాల నరేందర్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి




ప్రజాపక్షం/మునుగోడు: రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పగిళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి కట్ట దశరథ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో యువజన సంఘం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల కారణంగా ప్రజలకు సేవలు సక్రమంగా అందడం లేదని,ఒకవైపు నిరుద్యోగం పెరుగుతుండగా మరోవైపు ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసి,పారదర్శకంగా నియామక ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండలఉపాధ్యక్షులు కట్కూరి లింగస్వామి,శివర్ల నాగరాజు,మండల కార్యవర్గ సభ్యులు పగిళ్ల బాబా,బోయపల్లి సాయి, కిరణ్ పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మున్సిపల్ పరిధిలో వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ పథకాల అమలు తీరును మరింత సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ అధికారులతో పేర్కొన్నారు. బుధవారం మిర్యాలగూడ ఎన్ఎస్పీ అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు రూపాయల భోజన పథకం మున్సిపల్ పరిధిలో సక్రమంగా అమలవుతుందా లేదా అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీసీ వర్గాల సంక్షేమానికి సంబంధించిన వివిధ పథకాల అమలుపై సమగ్ర వివరాలు కోరుతూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా



చర్యలు చేపట్టాలన్నారు. ముందుగా ఎన్ఎస్పీ అతిథి గృహ ప్రాంగణానికి చేరుకున్న బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్‌కు మిర్యాలగూడ ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సంజీవ్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇస్తేరా స్వాగతం పలికారు.

## నకిరేకల్‌లో రెండున్నరేళ్లుగా అభివృద్ధి శూన్యం



మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శ

ప్రజాపక్షం/నకిరేకల్: నకిరేకల్ నియోజకవర్గంలో గత రెండున్నరేళ్లుగా అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చిరుమర్తి లింగయ్య విమర్శించారు.బుధవారం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌చౌటుప్పల్‌చిట్యాలనకిరేకల్‌సూర్యాపేటకోదాడ మీదుగా విజయవాడ వరకు ప్రతిపాదించిన బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌ను మార్చే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.నకిరేకల్ మీదుగానే బుల్లెట్ రైలు మార్గాన్ని కొనసాగించాలని కోరారు.బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ మార్పు నుంచి అభివృద్ధి పనులు,సాగునీటి సమస్యలు,బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసుల వరకు ప్రజా సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై ప్రారంభమైన అభివృద్ధి పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా నియోజకవర్గంలో కొత్తగా చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గత ఏడాది బతుకమ్మ సందర్భంగా పంపిణీ చేయాల్సిన చీరలను ఇప్పుడు పంపిణీ చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈసమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పీటీసీ తరాల బలరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, ఉపాధ్యక్షుడు గుండగోని జంగయ్య గౌడ్‌పాల్గొన్నారు.

## సంత్ రవిదాస్ మహారాజ్ ఆశయాలు ఆదర్శప్రాయం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సంత్ రవిదాస్ మహారాజ్ బోధించిన సమానత్వం, సోదరభావం, మానవతా విలువలు సమాజ నిర్మాణానికి మార్గదర్శకాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సంత్ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి దీపోత్సవం సందర్భంగా బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బొజ్జ పరుశురాములు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో కుల వివక్ష నిర్మూలన, సమానత్వం, మానవ సేవ కోసం కృషి చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగరాజు రుక్మారావు, ఫణి నాయుడు, పాండురంగాచారి పాల్గొన్నారు.

## బిజెపి చండూరు మున్సిపల్ అధ్యక్షుడిగా శ్రీహరి

ప్రజాపక్షం/చండూరు: భారతీయ జనతా పార్టీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడుగా చండూరు పట్టణానికి చెందిన భూతరాజు శ్రీహరి నియమితులయ్యారు. బుధవారం నియామక పత్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా భూతరాజు శ్రీహరి మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీలో బిజెపి బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో బిజెపి చండూరు మున్సిపల్ అధ్యక్ష బాధ్యలు అప్పగించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డికి , కోమటి వీరేశం , బిజెపి చండూరు మండల అధ్యక్షుడు అంజనేయులుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ముస్కు నరేందర్‌రెడ్డికి నివాళులు

ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మామా ముస్కు నరేందర్‌రెడ్డి మంగళవారం అనారోగ్యంతో మరణించారు.బుధవారం జరిగిన అంతిమ యాత్రలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,ఎమ్మెల్సీ నెలికంటి సత్యం లు పాల్గొన్నారు.నరేందర్‌రెడ్డి భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాలర్పించారు.నరేందర్‌రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,బిచ్చనగోని గాలయ్య,నాయకులు రామలింగం,బద్దుల సుధాకర్,దాసరి అంజయ్య,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు

నందికొండలో కోతుల బెడదపై స్థానికుల ఆందోళన



ప్రజాపక్షం/నందికొండ: మున్సిపాలిటీలో రోజురోజుకు కోతుల బెడద తీవ్ర రూపం దాల్చుతోంది. బుధవారం రోజువారీ పనులు ముగించుకుని ఇంటికి వస్తున్న పార్వతి అనే మహిళపై కోతులు ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.స్థానికులు వెంటనే స్పందించి ఆమెను కోతుల నుంచి రక్షించి చికిత్సకు తరలించారు.ప్రస్తుతం కాలనీలో కోతుల సంచారం అధికమై మహిళలు,చిన్నారులు,వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల పైకప్పులు,వంటశాలల్లోకి కోతులు వచ్చి ఆహార పదార్థాలను ధ్వంసం చేస్తున్నాయని, విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలోనూ భయపడుతున్నారని తెలిపారు.కోతుల బెడదను నివారించేందుకు అటవీ శాఖ, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, కోతులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు కోరుతున్నారు.

## రామలింగేశ్వర స్వామి మాస కల్యాణం



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :చెరువుగట్టు లోని ప్రసిద్ధ శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గురుపౌర్ణమి సందర్భంగా మాస కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం నుండి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించారు. ఆలయాన్ని పుష్పాలు, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.సాయంత్రం స్వామి వారికి,అమ్మవారికి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నిర్దేశిత గడువులోగా 'సర్'



ప్రజాపక్షం/చండూరు: నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని ట్రైని కలెక్టర్ నీలటూరు శ్రీకాంత్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం చండూరు ఆర్డీఓ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆర్డీఓ వందనపు శ్రీదేవి తో కలిసి నియోజక స్థాయిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు , ఏఈఆర్ఓల సమావేశం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గంలో సర్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేసేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీఓ వందనపు శ్రీదేవి , చండూరు తహసీల్దార్ రమాకాంత్ శర్మ, గట్టుప్పల తహసీల్దార్ రాములు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీష్ రెడ్డి బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఇటీవల నియోజక వర్గ వ్యాప్తంగా పలు రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో వైద్య సేవలు పొందిన 94 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందించారు.

## ఎర్ర సైదులు మృతి బాధాకరం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్ర సైదులు మృతి బాధాకరం అని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం సైదులు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంఎల్ఏ వెంట నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల అధ్యక్షులు సురేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌గౌడ్, సర్పంచ్‌లు శ్రీను, రాంసింగ్, పార్వతి వెంకటేష్‌గౌడ్, హరికృష్ణ, రాజు, పార్టీ నాయకులు కృష్ణ, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రతి నీటి చుక్కను వృధాకాకుండా ఒడిసి పట్టాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ అన్నారు. బుధవారం మైనంపల్లి గ్రామంలో సర్పంచ్ రాంసింగ్ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ జలసిరి కార్యక్రమంపై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంసింగ్ మాట్లాడుతూ తెలంగాణ జలసిరి కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి నీటి చుక్కను భూమిలోకి వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలునాయక్, పంచాయతీకార్యదర్శి అంబేద్కర్, వార్డు సభ్యులు లక్ష్మీ సంతోష, సునీత, కిషన్, నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లెంలలో 100 శాతం 'సర్' ప్రక్రియ పూర్తి

**ప్రజాపక్షం/చండూరు:** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చండూరు మండలం పుల్లెంల రెవిన్యూ గ్రామంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ మరియు నవీకరణ కార్యక్రమాన్ని గ్రామ రెవిన్యూ అధికారి సారథ్యంలో గ్రామ బిఎల్ఓ ల సహకారంతో 100శాతం పూర్తి చేసి మండలంలో ముందు వరుసలో ఉంచిన సందర్భంగా పుల్లెంల గ్రామ సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ గ్రామ రెవిన్యూ అధికారిని, బిఎల్ లను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిద్దడమే లక్ష్యం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కోటీశ్వరులుగా,మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.బుధవారం జిల్లా మహిళా సమా ఖ్యలో నిర్వహించిన నీలగిరి జిల్లా మహిళా సమాఖ్యకి సాన్ డ్రోన్ ఆపరేటర్ల మిరాయి సంస్థ 10 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై,శిక్షణ పూర్తి చేసిన మహిళలకు అభినందనలు తెలిపారు.స్వయం సహాయక సంఘాలకు చెందిన 50 మంది మహిళలకు సిఎస్ఆర్ డ్రోన్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం ఎంతో సంతోషకరమని కలెక్టర్ అన్నారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతో పాటు, ఇతరులకు కూడా సేవలు అందించగలరని అన్నారు. అనంతరం శిక్షణ పొందిన 50 మందికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, మిరాయి సీఈఓ విజయ్,హెట్రో సిఎస్ఆర్ చైర్మన్ సుధాకర్, పరిశ్రమల అధికారి సతీష్, నవరత్న శ్రీనివాస్,ఈశ్వర్,జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి సునీత,శిక్షకులు,అధికారులు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ అక్కతో మహిళల, బాలికలకు భద్రత




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళల, బాలికల భద్రతకు తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అడిషనల్ ఎస్పి రమేష్ అన్నారు.పోలీస్ అక్క కార్యక్రమంలో భాగంగా షీ టీం ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ పట్టణంలోని గౌతమి ఇంగ్లీష్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు.మహిళలపై వేధింపులు, ఈవ్ టీజింగ్, అసభ్య ప్రవర్తన, వెంటపడటం,సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బ్లాక్‌మెయిల్, సైబర్ నేరాలు వంటి ఘటనల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా కేంద్రం ఎస్ఐ అమీన్,రూరల్ ఎస్ఐ శివకుమార్,షీ టీం ఎస్ఐ గౌస్ తో పాటు అధికారులు, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి



**ప్రజాపక్షం/రామన్నపేట :** మునిపంపుల గ్రామ పంచాయతీ పరిధిలోని యూనియన్ బ్యాంకు బ్రాంచ్లో వినియోగదారుల అవసరాల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి బ్రాంచ్ మేనేజర్ శివకుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ మునిపంపుల యూనియన్ బ్యాంకుకు ప్రతి రోజూ గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది వినియోగదారులు వస్తుంటారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు మరియు చిన్నారులతో వచ్చే ఖాతాదారులు మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన బ్రాంచ్ మేనేజర్ శివకుమార్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు,ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్,పాలకవర్గం సభ్యులు యాదాసు లక్ష్మణ్ కుమార్,మేకల రాములు,మేకల జలందర్,కట్ట అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో జలసిరిపై అవగాహన






**ప్రజాపక్షం/నాంపల్లి:** ఎల్ నీనో ప్రభావం నేపథ్యంలో నీటి జల రక్షణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని,ఇంటింటికీ ఇంకుడు గుంతలను గులకరాళ్లతో నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ జంపాల లక్ష్మీ సైదులు సూచించారు.మండలంలోని వడ్డేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ జలసిరి కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు.జలసిరి పథకం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బుషిపాక యాదయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యులు జెట్టనబోయిన శంకర్, తిరుమణి అశోక్, బుషిపాక నాగరాజు పాల్గొన్నారు.

**ప్రత్యామ్నాయ పంటల అవగాహన కార్యక్రమం**

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పంటల అవగాహన కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయాలని రైతులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, ఏవో ఖాన్, మార్కెట్ డైరెక్టర్ సత్తయ్య, నాగు అంజయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బొజ్జ రఘుమారెడ్డి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/డిండి;** సిపిఐ సీనియర్ నాయకులు బొజ్జ రఘుమారెడ్డి మృతి బాధాకరం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బొజ్జ రఘుమారెడ్డి పార్థివ దేహం పై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. రఘుమారెడ్డి పార్టీ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించారని రఘుమారెడ్డి మరణించడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దీన్, పార్టీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా నీడలోనే శశికళ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలోనే పన్నాల శశికళ జీవించారని, ప్రజల కోసం పోరాటమే ఆమె జీవిత ధ్యేయంగా సాగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. బుధవారం పట్టణంలోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో వారు మాట్లాడారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శశికళ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఉద్యమాలు నడిపించారన్నారు. పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్,టాప్రా జిల్లా అధ్యక్షుడు జగదీశ్,జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్, పార్టీ నాయకులు సాకుంట్ల నరసింహ,బహురోజు ఇందిరా,ఒంటెపాక కృష్ణ,ఆకుల భాస్కర్,గింజల లక్ష్మి పాల్గొన్నారు.

## పల్లెలు పచ్చతోరణంలా మారాలి



**ప్రజాపక్షం/చింతపల్లి :** పల్లెలు పచ్చతోరణంలా మారాలని ఘడియగౌరారం గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు అన్నారు. మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు చేతుల మీదుగా బుధవారం గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఊటకుంటలు, బోర్‌బావుల రీఛార్జ్ నిర్మాణాలపై చర్చించి, అర్హులైన రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, జిపిఓ పాండు, టిఏ యాదయ్య, కవిత, యాదగిరి, సైదులు, సైదాభేగం, మస్తాన్, మమత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి కల్యాణం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నందు స్వామివారి కళ్యాణం పురస్కరించుకొని ఆలయ పూజారి ఎం,శ్రీనివాసచార్యులు శ్రీదేవి మాట్లాడుతూ మన ఆలయంలో కొలువై ఉన్న శ్రీ భూలీల సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేంద్ర జానకి,వైస్ చైర్మన్ కొంపెల్లి సుమలత సురేష్,జెల్ల వెంకటేష్, కొత్త మాసు మధుసూదన్ శోభ, మిరియాల వెంకటయ్య కవిత, రమేష్ జయమ్మ పాల్గొన్నారు.



# గురువే జ్ఞానానికి మార్గదర్శి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీలో వెలసిన శ్రీ సాయి దత్త ఆశ్రమంలో గురు పౌర్ణమి వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని శివాజీ నగర్, ముషంపల్లి రోడ్ లోని సాయిబాబా దేవాలయాలలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన మేయర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మేయర్ దంపతులు పాల్గొని, సాయిబాబా వారి ఆశీస్సులు పొందారు అనంతరం మేయర్ మాట్లాడుతూ శ్రీసాయిబాబా దివ్య కృపతో పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నకిరేకల్:** గురుపౌర్ణమి సందర్భంగా నకిరేకల్‌లోని షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం ,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,కట్టంగూర్ లో శ్రీ సాయి మణికంఠ ఆలయంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వేరు వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేర్వేరు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్,రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు. కట్టంగూరు మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగం,మాజీ జెడ్పిటిసి బిలరాం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల పరిధిలోని ఇంద్రపాలనగరం జగద్గురు శ్రీ ఆదిశంకర పీఠంలో శ్రీ మండల నర్సింహ గురుస్వామి అఘోర పీఠాధిపతి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) మహోత్సవం సందర్భంగా హోమం , అన్నదానం కార్యక్రమం జరుపబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురుదేవులు రమణంధాస్వామి, భరత్ కాశీనుండి మరియు మాణిక్యప్రభూ స్వామి, జయలలిత జహీరభద్, అంజి స్వామి గుంటూరు నుండి వచ్చి కార్యక్రమం విజయవంతం చేశారు.



**ప్రజాపక్షం /హాలియా:** గురు పౌర్ణమి వేడుకలు హాలియాలోని సాయిబాబా మందిరంలో భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు.గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని బుధవారం హాలియాలోని సాయిబాబా మందిరంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు తేలపోలు శేఖర్, ఆలయ ధర్మకర్త మిట్టపల్లి శివకుమార్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, హాలియా సీఐ రాఘవరావు, ఎస్సై సాయి ప్రశాంత్, సక్రు నాయక్, కర్ణ సాగర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల కేంద్రంలో కొలువుదీరిన సాయి సన్నిదిలో గురు పూర్ణిమా సందర్భంగా సాయిమందిరం బుధవారం భక్తుల తాకిడితో కిటకిటలాడింది. గురువును దైవస్వరూపంగా భావించే పవిత్ర దినాన్ని భక్తులు భక్తిశ్రద్దలతో జరుపుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమిరిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, ఊరె కృష్ణయ్య, తడకమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గురువే జ్ఞానానికి మార్గదర్శి అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీషిర్డి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, కౌన్సిలర్లు రాజేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మండల కేంద్రంలోని షిర్డిసాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కీర్తి శేషులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు కొంకపాక వెంకటేశ్వరశర్మ ధర్మపత్ని కస్తూరి లచే నిర్మించబడిన ఈ ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిర చైర్మన్ కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ, శివ ధనుంజయశర్మ, ఆలయ అర్చకులు శిష్ట రాఘవశర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలో నెలకొని ఉన్న సాయిబాబా మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలను కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాయిబాబా స్వామికి పంచామృత ఫల రసాలతో అభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, గురువులకు సత్కారం, మధ్యాహ్న హారతి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిసేవా సమితి నిర్వాహకులు రేపాల పురుషోత్తం, ఎంవి రమణరావు, మహేష్, అప్పారావు, బాలాజీనాయక్, దయాకర్, దివ్య, శ్రీనివాసరావు, భువనగిరి ఉపేందర్, సూర్యప్రకాశ్, మందిర పూజారి రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు.



## ఘన సత్కారం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గురు పూర్ణిమ సందర్భంగా నిత్య యోగ సాధకుల ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ కార్యాలయంలో గత 8 ఏండ్లుగా ఉచితంగా నిత్య యోగ సాధనను అందిస్తూ వందలాది మందికి ఆరోగ్య అవగాహన కల్పిస్తున్న ప్రముఖ యోగ గురువు రాపోలు వెంకటేశ్వర్లు ని శాలువా కప్పి, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్‌స్ట్రక్టర్ నరేందర్, నిత్య యోగ సాధకులు పిల్లి రామరాజు,చింత శివరామకృష్ణ,వనమ శ్రవణ్, గార్లపాటి శేఖర్, పోగుల రమేష్, కారింగు శ్రీనివాస్, ఆర్. ఆకాష్, రామలింగయ్య, వెంకట్ రెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

## స్నేహితుల చేయూత

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో 1999 /2000 పదవ తరగతి చదువుకున్న మోదుగు కుంట గ్రామానికి చెందిన సూధగాని కుమార్ భార్య మహేశ్వరీ అనారోగ్యంతో మరణించారు. అతని10వ తరగతి స్నేహితులు రూ.1,07,500 ఆర్థిక సహాయం అందచేసి తోడ్పాటును అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు లలిత, దేశమ్మ, రాజేశ్వరి, సంగీత, సిద్దేశ్వరి, దామోదర్ రెడ్డి, నిరంజన్, కుమార్, రాంరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## రెండు మూడు రోజుల్లో 100 శాతం పూర్తి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో 88.63 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.జిల్లాలో సర్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోందని, ఇప్పటి వరకు 88.63 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.బుధవారం సర్ ప్రక్రియ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో 100 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు అందజేసి,ఇప్పటి వరకు 88.63 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్ వివరించారు. రెండు మూడు రోజుల్లో 100 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియను సైతం చేపడుతున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి దశరథ,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రావొద్దు



**గువ్వల గుట్ట గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలి**

**ప్రజాపక్షం/చందంపేట;** ఎలినినో దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం చందంపేట ఎంపిడివో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భూగర్భ జలాలు పెరిగే అవకాశం లేదని, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు తాగునీటిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని, సక్రమ నీటి సరఫరాతో పాటు, ప్రస్తుతం ఉన్న నీటిని పొదుపుగా వాడుకునేలా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండలంలో రెండవ విడత మంజూరు అయిన ఇళ్ల నిర్మాణానికి గుడిసెల పరిశీలన కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో ఆదేశించారు. ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎంపిడివో వెంకటేశ్వర్లును ఆదేశించారు. గువ్వలగుట్టలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుపై శ్రద్ధ తీసుకోవాలని ఆర్డీవో పద్మప్రియను కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో దేవరకొండ ఆర్డీవో పద్మప్రియ, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఏవో లక్ష్మి, ఏఈ రాజు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రత్యేక ఓటర్ సవరణ నమోదు లక్ష్యం సాధించేందుకు ప్రతి ఒక్క రాజకీయ పార్టీ సహకరించాలని ఓటర్ నమోదు అధికారి, మిర్యాలగూడ ఆర్డీవో ఎస్.రమణారెడ్డి కోరారు. బుధవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, సంపూర్ణంగా పూర్తి చేసేందుకు పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఆగస్టు 3 ఎస్ఐఆర్ నమోదుకు చివరి తేదీ అని, ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. అదేవిధంగా పోలింగ్ బూత్ల ఏర్పాటుపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడటం, బోగస్ ఓట్లను తొలగించడం లక్ష్యంగా ఈ సవరణ చేపడుతున్నామని, దీనికి అన్ని పార్టీల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్, డిపిఓ జె. శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు పావని సరోజ, హేమలత, జవహర్, రాగ్యనాయక్, కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగునాయక్, పాతూరి శరత్, సిపిఎం నాయకులు డి. మల్లేష్, బీజేపి నాయకులు కన్మతరెడ్డి అశోక్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.